## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## పొట్టిముత్యాల వనజ

# బొద్దుగా...



## పెద్దలకు మాత్రమే

సన్నజాజి తీగలాంటి ఆ అమ్మాయి హంస గమనంతో నునుసిగ్గుతో అతని ముందుకూర్చుంది.

"అందాల బొమ్మలా వుంది. మా అబ్బాయికి జోడీ చక్కగా కుదిరింది" మెచ్చుకుంటూ అంది పెళ్ళికొడుకు తల్లి.

"ప్చ్" అంటూ పెదవి విరిచాడు ప్రమోద.

కొడుకు వాలకాన్ని గమనించి

"ఏ విషయమైందీ తర్వాత లెటర్ వ్రాస్తామండీ" అంటూ వెళ్ళిపోయారు.

"పిల్ల బంగారంలా వుంటే నీకు నచ్చక పోవడమేమిట్రా" విస్తుపోతూ అందామె ఇంటికి రాగానే.

బదులివ్వక మౌనంగా తలదించుకుని కూర్చున్నాడు.

"పోనీ నీ మనసులో ఎవరైనా వుంటే అదైనా మాతో చెప్పు. నీకు నచ్చిన అమ్మాయితోనే పెళ్ళి జరిపిస్తాం. ఒక్కగానొక్క పుత్రరత్నానివి. నీ ఇష్టాన్ని కాదంటామా" అనునయంగా అడిగాడతని తండ్రి

"నేనెవర్నీ ప్రేమించలేదు."

"అయితే ప్రతి పిల్లనీ చూడగానే పెదవి విరచి లేచెళతా వెందుకు?

తన మనసులోని మాటని ఎలా బయట పెట్టాలో తెలియక తటపటాయిస్తూ ఆనాడు అతడి ఫ్రెండన్న మాటలు గుర్తుకు తెచ్చుకోసాగాడు.

"బొద్దుగా ముద్దుగా వున్న అమ్మాయిని పెళ్ళాడినవాడికి ప్రతి రాత్రి శోభన రాత్రే.

అదే బక్కచిక్కి స్కెలిటెన్‌లాంటి పిల్లని పెళ్ళాడావే అనుకో బ్రతుకంతా అంధకార బంధురమే

"ఎందుకని " ఆసక్తిగా అడిగాడు వింటున్న ప్రమోద్.

"ఏముందీ ఆ బక్క పెళ్ళాన్ని దగ్గరకి తీసుకున్నామే అనుకో. కత్తుల బోనుని కౌగలించుకున్నట్లే'

శరీరంలోంచి పొడుచుకువచ్చిన ఆ బొమికలుమన అంగఅంగాల్లోకి గుచ్చుకుపోతుంటే అప్పుడు పరవశించడానికి బదులు ప్రత్యక్ష నరకాన్ని చవిమాడాల్సి వస్తుంది.

అదే బొద్దుగా వున్న ముద్దుగుమ్మని హత్తుకుంటే ఓహో ఆ హాయి ఆ స్వర్గం ఏమని వర్ణించను.

ఆమెపై అలా అలా మేను వాల్చామనుకో. ఫోమ్‌బెడ్‌పై పవళించినంత మెత్తగా, మత్తుగా తెల్లవారడం కూడా తెలియకుండా తేలిపోతుంటాం ఆ మన్మధలోకంలో

నే చెబుతున్న ఈ విషయాన్ని రేపర్‌లా తేల్చిగాతీసి పారేయకండి.

ఇది నా స్వానుభవంలోని నగ్నసత్యం.

నేనెందరో సుందరాంగుల్ని రుచిమాసి పసిగట్టానీ రహస్యం.

ఆ రూంలోనున్న ఫ్రెండ్సందరూ అతడు చెప్పే ఆ మాటల్ని నాదస్వరాన్ని వింటున్న నాగుబాముల్లా తలాడిస్తూ ఆలకించసాగారు.

"అడిగిందానికి సమాధానం చెప్పక, ఎంతసేపని అలా శూన్యంలోకి చూస్తుంటావురా" తల్లి రెట్టించి అడగడంతో ఉలిక్కిపడి వాస్తవంలోకి వస్తూ.

"నాకు... నాకు సన్నటోళ్ళొద్దు"

"అంటే! నరంలావున్న నీకు ఏనుగులాంటమ్మాయి కావాలా? ఇదేం పైత్యంరా"

"మరీ అంత లావమ్మాయిగాదే"

"సరే. నీ ఇష్టం" అంది.

నెలరోజులు తిరక్కముందే బొద్దుగావున్న భామ మెళ్ళో తాళి కట్టాడు ప్రమోద్.

ఆ రాత్రి ఆ సుఖంలోకి జారుకుపోయిన అతడు బారెడు పొద్దెక్కినా బిగుసుకున్న ఆ కౌగిలిని జుర్రుకుంటున్న ఆ అధరాల్ని వదల్లేకపోయాడు.

ఈ అమరసుఖం తనకు జీవితాంతం దక్కాలంటే భామ ఏ మాత్రం తగ్గకూడదు.

అంతే. అప్పట్నుంచి ఇంటిపనికి మనిషిని పెట్టి

ఆమెని అపురూపంగా చూసుకోసాగాడు.

"అసలే పీలగా, పిట్టలా వుండే నీకు పెళ్ళినీళ్ళతో ఒళ్లు చేస్తావేమోననుకుంటే మరీ అస్తిపంజరంలా అయిపోతున్నావేంట్రా

కొంపదీసి నైట్స్ ఓవర్ డ్రైవ్ చేస్తూ డ్రైరైపోతున్నావా" ఫ్రెండ్స్ కామెంట్ వేయసాగారు.





నేనెంత చిక్కినా ఫర్వాలేదు. యాక్టివ్‌పార్ట్ తీసుకునేవాడ్నిగనక.

నా భామ మాత్రం సన్నబడకూడదు. అనుకున్నాడు మనసులో మురిసిపోతూ.

పగలంతా మహారాణిలా బెడ్‌పై పడుకుని రెస్టు తీసుకుంటూ రాత్రంతా అతడు కోరినట్లుగా సుఖాన్నందించసాగిందామె.

ఓ రోజు సాయంత్రం ఆఫీసు నుండొచ్చిన ప్రమోద్‌కి భార్య కనబడకపోయేసరికి ఇల్లంతా వెదకుతూ డాబా పైకెళ్ళి చూసాడు.

పిట్టగోడనానుకుని పక్కింటి మేడవంక తదేకంగా చూస్తున్న భార్యని చూసి ఆశ్చర్యపోతూ

''ఏం చూస్తున్నావ్ భామా'' అంటూ ఆమె దగ్గరకొచ్చాడు.

''మెలిదిరిగిన కండల్తో దృఢంగా, పుష్టిగా ఎదుటివారి మనసుల్ని మేగ్నెట్‌లా ఇట్టే ఆకర్షించేస్తున్న అతగాడెవడండీ'' చూపుల్ని మరల్చకుండా అటే చూస్తూ అంది.

''ఏమో నాకేం తెల్సు. అయినా నువ్వలా అతడ్ని చూడ్డం బావోదు తెల్సా పద వెళ్దాం'' అన్నాడు ప్రమోద్.

''ప్రతి ఆడది కోరుకునేది అలా బొద్దుగా, ముద్దొస్తున్న మగాడు కావాలనుకుంటుందిగానీ ఎముకల గూడులాంటి మొగుడ్ని కాదండీ'' మంత్రముగ్ధలా అటే చూస్తూ తన్మయత్వంతో అనుకోసాగింది.

భార్యకేసి చూస్తూ నోటమాటరాక అలాగే చూస్తుండిపోయాడు ప్రమోద్.

– వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్